నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
III
పోటీపరీక్షల ప్రత్యేకం
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
శనివారం 1 జూలై 2023

| నీటి లోతును బట్టి సునామీ గంటకు ఎన్ని కిలోమీటర్లు ప్రయాణిస్తుంది? | పసిఫిక్ సునామీ హెచ్చరిక వ్యవస్థను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు? | భారతదేశంలో తరచూ భూకంపాలు సంభవించే రాష్ట్రం? | దేశంలో భూపాతాలు 'ఎక్కువ నుంచి అత్యంత ఎక్కువ' ఉండే ప్రాంతాలు ఏవి? |
|---|---|---|---|
| 600-800 కి.మీ | 1949 | అసోం | హిమాలయాలు |

# సుప్రీంకోర్టులో ప్రస్తుత న్యాయమూర్తుల సంఖ్య ఎంత?



## కరెంట్ అఫైర్స్

1. ఇటీవల రష్యా, ఉక్రెయిన్‌లోని ఏ నగరాన్ని స్వాధీనం చేసుకుంది?
   1) కీవ్ 2) బెర్లిన్
   3) బఖ్‌ముత్ 4) నైరోబీ
2. సిద్ధరామయ్య కర్ణాటక రాష్ట్రానికి ఎన్నో సీఎంగా ఎన్నికయ్యారు?
   1) 22 2) 24
   3) 23 4) 25
3. ఇటీవల వార్తల్లో నిలిచిన క్వీన్ మేరీ విశ్వవిద్యాలయం ఏ దేశంలో ఉంది?
   1) బ్రిటన్ 2) అమెరికా
   3) చైనా 4) ఆస్ట్రేలియా
4. జపాన్‌లోని హిరోషిమాలో జరిగిన 49వ జీ-7 సదస్సు ముఖ్య అతిథి ఎవరు?
   1) భారత్ 2) రష్యా
   3) చైనా 4) ఉక్రెయిన్
5. 2022, 48వ జీ-7 సదస్సును ఏ దేశం నిర్వహించింది?
   1) యూకే 2) జర్మనీ
   3) ఫ్రాన్స్ 4) కెనడా
6. ఇండియా ఏ దేశంతో హరిత H2, సెమీకండక్టర్, విద్య, నైపుణ్యం, పర్యాటక రంగాల్లో పరస్పర సహకారానికి ఒప్పందం చేసుకుంది?
   1) జపాన్ 2) అమెరికా
   3) యూకే 4) చైనా
7. ప్రపంచ కప్ ఆర్చరీలో భారత్ ఎన్ని స్వర్ణాలు సాధించింది?
   1) 3 2) 2 3) 1 4) 4
8. దేశంలో రెండో అతిపెద్ద క్రికెట్ స్టేడియాన్ని ఏ నగరంలో నిర్మిస్తున్నారు?
   1) జైపూర్ 2) ముంబై
   3) వారణాసి 4) భోపాల్
9. దేశంలోనే మొదటిసారి సౌరశక్తితో నడిచే బోట్ (సూర్యాంషు)ను ఏ రాష్ట్రం ప్రవేశపెట్టింది?
   1) కేరళ 2) మధ్యప్రదేశ్
   3) గుజరాత్ 4) అసోం
10. ఏ రాష్ట్రంలో డెంగీ కేసులు అధికంగా వస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది?
   1) తమిళనాడు 2) కర్ణాటక
   3) ఏపీ 4) అన్నీ
11. దేశంలో జాతీయ భద్రత చట్టం ఎప్పుడు వచ్చింది?
   1) 1960 2) 1970
   3) 1980 4) 1990
12. జైళ్ల భద్రత కోసం డ్రోన్లను ఏ రాష్ట్ర అధికారులు ప్రవేశపెట్టారు?
   1) మహారాష్ట్ర 2) గోవా
   3) కర్ణాటక 4) ఒడిశా
13. అంతర్జాతీయ శాంతి దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?
   1) సెప్టెంబర్ 25
   2) ఏప్రిల్ 10
   3) సెప్టెంబర్ 21
   4) ఏప్రిల్ 4
14. సుప్రీంకోర్టులో ప్రస్తుత న్యాయమూర్తుల సంఖ్య ఎంత?
   1) 32 2) 33
   3) 34 4) 35

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 2 | 3. 1 | 4. 1 |
| 5. 2 | 6. 1 | 7. 2 | 8. 1 |
| 9. 1 | 10. 4 | 11. 3 | 12. 1 |
| 13. 3 | 14. 3 | | |

1. ప్రపంచంలోనే తొలిసారి మూడు నెలల పసి కందుకు మూత్రపిండాల సర్జరీ ఏ దేశంలో జరిగింది?
   1) చైనా 2) ఇండియా
   3) జపాన్ 4) అమెరికా
2. ఇటీవల వార్తల్లో నిలిచిన లేబర్ పార్టీ ఏ దేశానికి చెందిన ప్రతిపక్ష పార్టీ?
   1) అమెరికా 2) బ్రిటన్
   3) కెనడా 4) ఇటలీ
3. సువెల్లా బ్రేవర్‌మెన్ ఏ దేశ హోంమంత్రి?
   1) బ్రిటన్ 2) యూఏఈ
   3) జపాన్ 4) ఫ్రాన్స్
4. దేశంలో ఏ ఆర్టికల్ ప్రకారం రాష్ట్రపతి మాత్రమే పార్లమెంటు మొత్తాన్ని సమావేశపర్చాలి?
   1) 86 2) 87 3) 85 4) 84
5. ఇటీవల భారత ప్రధాని ఏ దేశ పర్యటనకు వెళ్లారు?
   1) పపువా న్యూగినియా 2) జపాన్
   3) అమెరికా 4) ఫ్రాన్స్
6. జేమ్స్ మరాపే ఏ దేశ ప్రధానమంత్రిగా పని చేస్తున్నారు?
   1) పపువా న్యూగినియా 2) కెనడా
   3) టర్కీ 4) సూడాన్
7. దేశంలో మూడో జీ20 పర్యాటక వర్కింగ్ గ్రూప్ సమావేశం ఎక్కడ జరగనుంది?
   1) ఢిల్లీ 2) శ్రీనగర్
   3) ముంబై 4) లక్నో
8. మనదేశంలో జీవవైవిధ్య పరిరక్షణ చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
   1) 2001 2) 2002
   3) 2003 4) 2004
9. ప్రస్తుతం ఏ దేశ ద్రవ్యోల్బణం 30% పైగా ఎగబాకింది?
   1) ఇండియా 2) పాకిస్థాన్
   3) సిరియా 4) అఫ్గానిస్థాన్
10. జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   1) మే 20 2) మే 21
   3) మే 22 4) మే 19
11. ఇండియా ఏ దేశంతో సముద్రశక్తి 2023 నౌకాదళ సంయుక్త విన్యాసాలు నిర్వహించింది?
   1) బంగ్లాదేశ్ 2) శ్రీలంక
   3) ఇండోనేషియా 4) థాయిలాండ్
12. స్పేస్ వాక్ చేసిన తొలి అరబ్ వ్యోమగామి ఎవరు?
   1) సుల్తాన్ అల్‌నెమోదీ
   2) సుల్తాన్ అబ్దుల్లా
   3) సుల్తాన్ జాయేద్
   4) సుల్తాన్ పులానా
13. 99.6% కచ్చితత్వంతో గుండె పోటును గుర్తించే A.I టూల్‌ను ఏ దేశ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు?
   1) లండన్ 2) బ్రెజిల్
   3) అమెరికా 4) కెనడా
14. 2023-24 ప్రపంచ జీడీపీలో భారత్ ఎంత శాతం వాటా కలిగి ఉంది?
   1) 15% 2) 16%
   3) 17% 4) 18%
15. 2023 అక్టోబర్‌లో జరగనున్న జాతీయ క్రీడల్లో ఏ రాష్ట్రానికి చెందిన క్రీడను (గట్కా మార్షల్ ఆర్ట్స్) తొలిసారిగా చేరుస్తున్నారు?
   1) పంజాబ్ 2) గోవా
   3) ఒడిశా 4) హిందుస్థాన్ పెట్రోల్

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 2 | 3. 1 | 4. 3 |
| 5. 1 | 6. 1 | 7. 2 | 8. 2 |
| 9. 2 | 10. 2 | 11. 3 | 12. 1 |
| 13. 1 | 14. 2 | 15. 1 | |

1. IIFA జీవితకాల సాఫల్య పురస్కారం ఎవరికి లభించింది?
   1) రజనీకాంత్ 2) కమల్‌హాసన్
   3) అమితాబ్ బచ్చన్ 4) అమీర్‌ఖాన్
2. ది కంపానియన్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ ఫిజీ పురస్కారం ఎవరికి లభించింది?
   1) నరేంద్ర మోదీ 2) రతన్ టాటా
   3) ముకేష్ అంబానీ 4) గౌతమ్ అదానీ
3. వరల్డ్ టూరిజం బారోమీటర్ నివేదికను ఏ సంస్థ విడుదల చేసింది?
   1) UNWTO 2) UNO
   3) UNICEF 4) WTO
4. సహకార సే సమృద్ధి లక్ష్యంగా దేశంలో ఎన్ని కొత్త రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేయాలని కేంద్రం భావిస్తుంది?
   1) 1000 2) 1100
   3) 1200 4) 1300
5. నేషనల్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ సెంటర్‌ను ఏ సంస్థ స్థాపించింది?
   1) REMC 2) GAIL
   3) NTPC 4) IOC
6. బుర చహోరి వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?
   1) అసోం 2) పంజాబ్
   3) గోవా 4) కర్ణాటక
7. NVS-01 నావిగేషన్ శాటిలైట్‌ను ఏ దేశం ప్రయోగించనుంది?
   1) ఇండియా 2) చైనా
   3) జపాన్ 4) అమెరికా

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 1 | 3. 1 | 4. 2 |
| 5. 1 | 6. 1 | 7. 1 | |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్, మేడిపల్లి, హైదరాబాద్
9652578639



## పాలిటీ

36. పంచాయతీ వ్యవస్థను 'ప్రజాస్వామ్య పాఠశాల, వాస్తవ స్వరాజ్'గా పేర్కొన్నది ఎవరు?
   1) మహాత్మాగాంధీ
   2) జవహర్‌లాల్ నెహ్రూ
   3) మెట్‌కాఫ్
   4) లార్డ్ రిప్పన్
37. అశోక్ మెహతా కమిటీ (1978) సిఫారసులకు సంబంధించి కింది వాటిలో సరికానివి ఏవి?
   ఎ. జిల్లా స్థాయిలో ఆడిట్ చేయాలి
   బి. ఎస్సీ, ఎస్టీలకు జనాభా ఆధారంగా సీట్లను రిజర్వ్ చేయాలి
   సి. గ్రామ పంచాయతీలను రద్దు చేయాలి
   డి. జిల్లా పరిషత్‌లను క్రమంగా రద్దు చేయాలి
   1) ఎ, బి, సి 2) ఎ, సి
   3) బి, సి 4) డి
38. ఏ కమిషన్ సిఫారసుల ప్రకారం దేశంలో సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు?
   1) వి.టి. కృష్ణమాచారి కమిషన్
   2) బల్వంతరాయ్ మెహతా కమిటీ
   3) అశోక్ మెహతా కమిటీ
   4) పైవేవీ కావు
39. గ్రామ పంచాయతీ/మండల పరిషత్తు (లేదా) జిల్లా పరిషత్తు నిధులతో నిర్మాణాలు చేపట్టుటకు, రెండు గ్రామాలు (లేదా) పంచాయతీరాజ్ సంస్థల మధ్య వచ్చే వివాదాల పరిష్కారానికి ఉమ్మడి కార్యాచరణ కమిటీలను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించేది ఎవరు?
   1) మండల పరిషత్ అభివృద్ధి అధికారి
   2) పంచాయతీ కార్యదర్శి
   3) సర్పంచ్
   4) మండల పరిషత్ ప్రెసిడెంట్
40. స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి 'రిప్పన్ తీర్మానం' ఎప్పుడు చేశారు?
   1) 1882 మే 18
   2) 1882 జూన్ 18
   3) 1884 మే 18 4) 1882 ఏప్రిల్ 18
41. స్థానిక స్వపరిపాలన సంస్థలకు ఎన్నికలు నిర్వహించేది?
   1) భారత ఎన్నికల సంఘం
   2) రాష్ట్ర ఎన్నికల కమిషన్
   3) జిల్లా కలెక్టర్
   4) పంచాయతీరాజ్ శాఖ
42. కింది వాటిలో పంచాయతీ వ్యవస్థ ఉద్దేశం కానిది ఏది?
   1) ప్రజాస్వామ్య వికేంద్రీకరణ
   2) భాగస్వామ్య ప్రజాస్వామ్యం
   3) స్థానిక నాయకత్వాన్ని పెంపొందించటం
   4) సామాజిక న్యాయాన్ని అందించడం
43. గ్రామసభకు సంబంధించి కింది వాటిలో సరైన వ్యాఖ్య ఏది?
   1) నిర్ణీత కోరం ఉండదు
   2) సంవత్సరానికి కనీసం రెండు పర్యాయాలు సమావేశం కావాలి
   3) గ్రామసభకు సర్పంచ్ (లేదా) ఉపసర్పంచ్ అధ్యక్షత వహిస్తారు
   4) పైవన్నీ
44. కింది వాటిలో పంచాయతీల విధి కానిది ఏది?
   1) పారిశుద్ధ్య నిర్వహణ
   2) విద్యుచ్ఛక్తి
   3) శ్మశానాల నిర్వహణ
   4) పర్యావరణ పరిరక్షణ
45. మన రాష్ట్రంలో అమల్లో ఉన్న స్థానిక స్వపరిపాలన వ్యవస్థ ఏది?
   1) గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్
   2) గ్రామ పంచాయతీ, పంచాయతీ సమితి, జిల్లా ప్రజా పరిషత్
   3) గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్
   4) పైవేవీ కావు
46. 'స్థానిక సంస్థలు అనేవి విఫలమైన భగవంతుడు కాదు' అని పేర్కొన్న కమిటీ?
   1) అశోక్ మెహతా కమిటీ
   2) జి.వి.కె. రావు కమిటీ
   3) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ
   4) పైవేవీ కావు
47. మండల పరిషత్ అధ్యక్షుడిని ఏ విధంగా ఎన్నుకుంటారు?
   1) ఓటర్లు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు
   2) మండల పరిషత్ సభ్యులు ఎన్నుకుంటారు
   3) మండల పరిషత్‌కు ఎన్నికైన సభ్యులు ఎన్నుకుంటారు
   4) మండలంలోని సర్పంచులందరూ కలిసి ఎన్నుకుంటారు
48. 73వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) ఏ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది?
   1) 1993 జూన్ 1
   2) 1992 ఏప్రిల్ 24
   3) 1992 జూన్ 1
   4) 1993 ఏప్రిల్ 24
49. కింది వాటిలో పంచాయతీల కాల పరిమితిని 4 సంవత్సరాలుగా సిఫారసు చేసిన కమిటీ?
   1) బల్వంతరాయ్ మెహతా కమిటీ
   2) అశోక్ మెహతా కమిటీ
   3) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ
   4) పైవేవీ కావు
50. రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో 1/3 వంతు నిధులను స్థానిక స్వపరిపాలనా సంస్థలకు కేటాయించాలని సూచించిన కమిటీ?
   1) అశోక్ మెహతా కమిటీ
   2) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ
   3) జి.వి.కె. రావు కమిటీ
   4) వి.కె.ఆర్.వి. రావు కమిటీ

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 36. 2 | 37. 4 | 38. 1 | 39. 1 |
| 40. 1 | 41. 2 | 42. 4 | 43. 4 |
| 44. 2 | 45. 1 | 46. 1 | 47. 3 |
| 48. 4 | 49. 2 | 50. 2 | |